


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 154 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 29 అక్టోబర్ 2024 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## ఫుట్‌బాల్ అంటే మాకూ ఇష్టమే

- మ్యాచ్ సందర్భంగా స్పెయిన్‌లో మాదిరిగానే భారతీయులు కూడా ఎంతో ఉద్విగ్నతకు లోనయ్యారు
- మ్యాచ్ ఫీవర్ భారత్‌లోనూ ఉంది
- "భారతీయులు స్పానిష్ ఫుట్‌బాల్ ఆటను ఎంతో ఇష్టపడతారు.
- స్పెయిన్ తో బంధం బలోపేతం..
- ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం

- ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు.
- పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు.
- సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు
- ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే?
- నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్
- పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు



హైదరాబాద్

రాజకీయ వ్యూహాల్లో కేసీఆర్ మౌనం ఓ హాట్ టాపిక్. ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు. సందర్భం వచ్చినప్పుడు..తాను మాట్లాడక తప్పదనుకున్నప్పుడు మాత్రమే ఆయన మీడియా ముందుకు వస్తారు. పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే? నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్. పదేళ్ల - మిగతా3లో



## తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం

- ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయి
- ఆయిల్ ఫెడ్‌తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు
- తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియాలో వెతికాం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు

భద్రాద్రి కొత్తగూడెం

మలేషియా పర్యటనపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్...రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలించినట్లు వివరించారు. మలేషియా - మిగతా3లో




## రాజకీయ వర్గాల్లో కూడా న్యాయవ్యవస్థ పట్ల ఎంతో గౌరవం ఉంది

- రిటైర్‌మెంట్ కు కొన్ని రోజుల ముందు సుప్రీం సీజే ఆసక్తికర వ్యాఖ్యలు
- గణేశ్ పూజ కోసం ప్రధాని మోదీ తన నివాసానికి రావడంపై మాట్లాడిన చంద్రచూడ్
- అలాంటి సమావేశాలలో న్యాయపరమైన విషయాలే చర్చించబోమని వెల్లడి
- న్యాయవ్యవస్థ బడ్జెట్ రాష్ట్రం నుంచే వస్తుంది
- కానీ ఈ బడ్జెట్ జడ్జిల కోసం కాదు


# రాష్ట్రంలో బలహీన పడిన ఆవర్తనం

- పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- గత నాలుగు రోజుల క్రితం ఏర్పడిన వాయుగుండం అల్పపీడనంగా మారింది
- మరింత బలహీనపడి ఆవర్తనంగా మారినట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడి
- తెలంగాణతో పాటుగా ఏపీలోనూ వర్షాలు కురిసే అవకాశం లేదు



హైదరాబాద్

బంగాళాఖాతంలో గత నాలుగు రోజుల క్రితం ఏర్పడిన వాయుగుండం అల్పపీడనంగా మారింది. అది మరింత బలహీనపడి ఆవర్తనంగా మారినట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇది ఒడిశా తీర ప్రాంతంపై కొనసాగుతుందని చెప్పారు. అయితే ఈ ఆవర్తనం మరింత బలహీన పడటం వల్ల వర్షాలకు ప్రస్తుతం - మిగతా3లో



## కెనడాలో టెస్లా కారు ప్రమాదం..

- నలుగురు భారతీయులు మృతి
- ప్రయాణిస్తున్న కారు.. హైవేపై ఉన్న గార్డ్ రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో మంటలు
- లేక్ షోర్ బౌల్‌వార్డ్ ఈస్ట్, చెర్రీ స్ట్రీట్ వద్ద గత గురువారం ప్రమాదం జరిగినట్లు టొరంటో పోలీసులు వెల్లడి


## కుల గణన ఉంటుందా లేదా?

- ఓబీసీ లెక్క తేలుతుందా లేదా?
- 2025 నుంచి 2035, ఆ తర్వాత 2035 నుంచి 2045 అన్న రీతిలో లెక్కింపు ప్రక్రియ మారుతుందని ఓ ప్రభుత్వ అధికారి వెల్లడి
- జాతీయ జనాభా రిజిస్టర్‌ను త్వరలోనే చేయనున్న అప్‌డేట్
- 2026 నాటికి జనాభా లెక్కల వివరాలను వెల్లడించనున్నారు.



# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్‌లు బదిలీ..
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డికి బాధ్యతలు
- నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి నియామకం
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియామకం




హైదరాబాద్:

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. పురపాలక శాఖ డైరెక్టర్‌గా టీకే శ్రీదేవి, సీసీఎల్‌ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మంద మకరందు, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా జెడ్‌కే హనుమంతు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్.హరీశ్ బదిలీ అయ్యారు. విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త - మిగతా3లో



## నాలుగోసారి కూడా మోదీనే ప్రధాని

- బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నాలుగోసారి ప్రధాని చేసేందుకు కట్టుబడి పనిచేయాలని పార్టీ నేతలకు పిలుపు
- మోదీ ప్రధాని అయిన నాటి నుంచి ప్రత్యేక ప్రేమను చూపుతూ మద్దతిస్తున్నారని ప్రశంస
- ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ఆసక్తికర వ్యాఖ్యలు

# నువ్వు మోసం చేయనిది ఎవర్ని?

రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన హరీశ్‌రావు

విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేసిండు రేవంత్ రెడ్డి

2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు.

నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు



హైదరాబాద్

రేవంత్ రెడ్డి నీ పాలనలో.. నువ్వు మోసం చేయనిది ఎవర్ని..? ఉసురు పోసుకోనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతి పక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేసిండు రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని - మిగతా3లో

# ఫుట్‌బాల్ అంటే మాకూ ఇష్టమే



**వడోదర:** స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ భారత్ లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. మోదీతో కలిసి ఆయన గుజరాత్ లోని వడోదరలో ఇవాళ పర్యటంచారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జరిగిన స్పానిష్ ఫుట్ బాల్ ఆట గురించి మోదీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ ఆటను భారత ప్రజలు కూడా ఎంతో ఇష్టపడతారని మోదీ అన్నారు. మ్యాచ్ సందర్భంగా స్పెయిన్ లో మాదిరిగానే భారతీయులు కూడా ఎంతో ఉద్విగ్నతకు లోనయ్యారని.. మ్యాచ్ ఫీవర్ భారత్ లోనూ ఉందని తెలిపారు.

**ఫుట్ బాల్ అంటే మాకూ ప్రాణమే..**

"భారతీయులు స్పానిష్ ఫుట్‌బాల్ ఆటను ఎంతో ఇష్టపడతారు. నిన్న జరిగిన రియల్ మాడ్రిడ్, బార్సిలోనా మ్యాచ్ గురించి ఇక్కడ కూడా చర్చనడిచింది. బార్సిలోనా అద్భుత విజయాన్ని ఇక్కడ కూడా సెలబ్రేట్ చేసుకున్నారు. ఇరు జట్లకు సంబంధించిన అభిమానులు ఇక్కడ కూడా ఉన్నారు. నిన్న మ్యాచ్ కోలాహలం స్పెయిన్ తో పాటు భారత్ లోనూ కనపడిందని నేను చెప్పగలను" అని వడోదర రోడ్‌షోలో ప్రసంగిస్తూ మోదీ వివరించారు. లాలిగా టోర్నీలో భాగంగా రియల్ మాడ్రిడ్ జట్టును బార్సిలోనా 4-0 తేడాతో ఓడించింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్ విజయం గురించి మోదీ ప్రస్తావించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ఆటపై ఆయనకున్న పరిజ్ఞానం చూసి పలువురు ప్రశంసిస్తున్నారు.

**స్పెయిన్ తో బంధం బలోపేతం..**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చలు ఇరుదేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అన్నారు.

# రాజకీయ వర్గాల్లో కూడా న్యాయవ్యవస్థ పట్ల ఎంతో గౌరవం ఉంది




గత నెలలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నివాసంలో జరిగిన గణేశ్ పూజకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా హాజరుకావడం తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. ఆ వివాదంపై రిటైర్‌మెంట్‌కు కొన్ని రోజుల ముందు జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. అలాంటి సమావేశాలలో న్యాయపరమైన విషయాలేవీ చర్చించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ వ్యవస్థలో చాలా పరిణతి ఉందని, ఇలాంటి సమావేశాల సమయంలో పెండింగ్ కేసుల గురించి రాజకీయ నేతలు ఎప్పుడూ అడగరని ఆయన పేర్కొన్నారు. "నేను గతంలో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశాను. కొత్త ప్రధాన న్యాయమూర్తిని నియమించాక సీఎం ఇంటికి వెళ్లేవారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కూడా చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లేవారు. సమావేశాల ఎజెండాను నిర్ణయించేవారు. రాష్ట్రంలో 10 ప్రాజెక్టులు జరుగుతున్నాయని అనుకుందాం.. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ బడ్జెట్ ఎంత అనే ప్రాధాన్యతలను ముఖ్యమంత్రి తెలిపేవారు. భేటీ కాకుండా లేఖల ద్వారా ఈ వివరాలు తెలుసుకోవాలనుకుంటే అది అయ్యే పని కాదు. అంతేకాదు, న్యాయవ్యవస్థ బడ్జెట్ రాష్ట్రం నుంచే వస్తుంది. కానీ ఈ బడ్జెట్ జడ్జిల కోసం కాదు. జిల్లాల్లో కొత్త కోర్టు భవనాలు, న్యాయమూర్తులకు కొత్త నివాసాలు కావాలి. ఇలాంటి వాటి కోసం ప్రధాన న్యాయమూర్తి - ముఖ్యమంత్రి సమావేశాలు కావడం అవసరం... ఈ సమావేశాల్లో కేసుల ప్రసక్తి రాదు" అని సీజే డీవై చంద్రచూడ్ అన్నారు. ఆగస్టు 14, జనవరి 26, పెళ్లి లేదా సంతాప వేదికలలో ముఖ్యమంత్రి, చీఫ్ జస్టిస్ ఒకరినొకరు కేవలం కలుసుంటారంతే, జుడీషియల్ వ్యవహారాలేమీ అక్కడ చర్చకు రావని ఆయన క్లారిటీ ఇచ్చారు. 'లోక్‌సత్తా' వార్షిక ఉపన్యాసంలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు క్రమం తప్పకుండా సమావేశాలు కావడం ఒక ఆనవాయతీ అని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ భేటీలు ఎందుకని జనాలు భావిస్తున్నారని, కానీ రాజకీయ వర్గాల్లో కూడా న్యాయవ్యవస్థ పట్ల అపారమైన గౌరవం ఉందని, ఈ విషయంలోనే మన రాజకీయ వ్యవస్థ పరిపక్వత దాగి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## 'ఉత్తరప్రదేశ్‌లో గాలి కాలుష్యానికి పాకిస్థాన్ కారణం'.. అధికారి ఆరోపణ



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని మూడు నగరాల్లో గాలి కాలుష్యానికి పాకిస్థాన్ కారణమని కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆరోపించారు. పొరుగుదేశంలో వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టడం వల్ల గ్రేటర్ నోయిడా, నోయిడా, ఘజియాబాద్‌లో గాలి విషపూరితంగా మారిందన్నారు. ఈ మూడు నగరాల్లో గాలి నాణ్యత సూచి (ఏక్యూఐ) దారుణంగా పడిపోయింది. నోయిడాలో 304, గ్రేటర్ నోయిడాలో 312, ఘజియాబాద్‌లో 324 మేర ఏక్యూఐ నమోదైంది. కాగా, గ్రేటర్ నోయిడాలోని ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి డీకే గుప్తా గాలి కాలుష్యం గురించి మీడియాతో మాట్లాడారు. 'ఈ ఏడాది నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్‌లో ఒకే రోజు గాలి నాణ్యత సూచి దారుణంగా పడిపోవడం ఇదే మొదటిసారి. మన పొరుగు దేశం పాకిస్థాన్‌ను నిందించాల్సిన అవసరం ఉంది. ఆ దేశంలో పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల ఈ మూడు నగరాల్లో గాలి విషపూరితంగా మారింది' అని అన్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ నుంచి 500 కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్ ఉన్నది. దీంతో ఆ రాష్ట్రంలో గాలి కాలుష్యానికి పొరుగు దేశం కారణమని కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆరోపించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## సీఎం కాన్వాయ్‌కి యాక్సిడెంట్



**తిరువనంతపురం:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎస్కార్ట్ వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్న అనూహ్య ఘటన సోమవారంనాడు చోటుచేసుకుంది. కేరళ తిరువనంతపురంలోని వామనపురంలో ఈ ఘటన జరిగింది. రోడ్డుపై కాన్వాయ్ వెళ్తుండగా ఎదురుగా స్కూటర్ వచ్చింది. ఊహించని ఈ పరిణామంతో ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని 5 కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఎస్కార్ట్ వాహనాల్లోని మొదటి వాహనం డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఆ వెనుక ఉన్న ఎస్కార్ట్ వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొన్నాయని సమాచారం. ఈ ఘటనలో ముఖ్యమంత్రి వాహనం కూడా స్వల్పంగా దెబ్బతింది. అయితే, సీఎంకు ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ఎలాంటి జాప్యం లేకుండా ముఖ్యమంత్రి తన ప్రయాణం కొనసాగించారు. కాగా, సీఎం కాన్వాయ్‌కు చెందిన వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సేఫ్టీ ప్రోటోకాల్‌ను తిరిగి అమల్లోకి తెచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

# నాలుగోసారి కూడా మోదీనే ప్రధాని



**న్యూఢిల్లీ:** నరేంద్ర మోదీని నాలుగవసారి ప్రధానమంత్రిని చేసేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలంటూ పార్టీ నేతలకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చారు. మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేసినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయేలో కీలక భాగస్వామిగా ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల జరిగిన ఎన్డీయే సమావేశంలో మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. నాలుగోసారి కూడా మోదీనే ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్ పట్ల మోదీ నిరంతరం తన అభిమానాన్ని చాటుకుంటున్నారని నితీష్ ప్రశంసించారు. బీహార్‌కు సాయం పెంచుతూ పోతున్నారని అన్నారు. మోదీ నాలుగోసారి కూడా ప్రధాని అవుతారని తాను ధీమాగా చెప్పగలనని అన్నారు. అందుకు జేడీయూ పార్టీ సభ్యులందరూ కట్టుబడి ఉండాలని కోరారు.

బీజేపీతో 1996 నుంచి తమకు అనుబంధం ఉన్న విషయాన్ని నితీష్ కుమార్ గుర్తుచేస్తూ, పటిష్ట భాగస్వామ్యం కారణంగానే సమర్థవంతంగా రాష్ట్రానికి సేవలందించ గలిగామని చెప్పారు. అయితే కొందరు భాగస్వామ్య పార్టీల వల్ల తమ కూటమి పలు సవాళ్లను ఎదుర్కొందన్నారు. ఆర్జేడీతో ఇంతకుముందు పొత్తు పెట్టుకోవాలనే నిర్ణయం వెనుక కొందరు వ్యక్తులుతో పాటు తన మంత్రి విజేంద్ర యాదవ్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆర్జేడీతో పొత్తు పెట్టుకోవాలని వారు తనకు సలహా ఇచ్చారనీ, గతంలో కూటమిలు మారడానికి ఇంటర్నల్ డైనమిక్స్ కారణమయ్యాయని అన్నారు. ఏదిఏమైనప్పటికీ మోదీ నాయకత్వం, తమ కూటమికి చారిత్రక ప్రాధాన్యం ఉందని, బీహార్ రాజకీయ ముఖచిత్రంలో వ్యూహాత్మక మార్పులు తెచ్చామని అన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ తమ పొత్తు పదిలమని నితీష్ స్పష్టం చేశారు.

# ఇంగ్లీష్ ఛానల్ దాటే ప్రయత్నంలో భారతీయుడి మృతి

**ప్రతికూల వాతావరణంతో పడవ ప్రమాదం**

**అదేసమయంలో గుండుపోటు రావడంతో మరణం**

**ఈ ఏట ఇప్పటికే 56కి చేరిన మరణాలు**

వసలదారులతో కలిసి ఇంగ్లీష్ ఛానల్ దాటే క్రమంలో ఓ భారతీయుడు (40) ప్రాణాలు కోల్పోయాడు. బోటు ప్రమాదం కారణంగా ఆ వ్యక్తి మరణించాడు. ప్రమాద సమయంలో సదరు వ్యక్తికి గుండెపోటు రావడంతో... చికిత్స అందించినప్పటికీ మరణించాడు. ఈ ఘటన ఆదివారం ఉదయం ఉత్తర ఫ్రాన్స్‌లో జరిగినట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఇంగ్లీష్ ఛానల్‌లోని ఫ్రెంచ్ జలాలను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ సంస్థ ప్రకారం.. చిన్న పడవలపై ఛానల్‌ను దాటేందుకు ప్రయత్నించిన వలసదారులకు ఈ సంవత్సరం అత్యంత విషాదభరితంగా మిగిలిపోయింది. తాజాగా ఈ వ్యక్తి మరణంతో ఈ ఏడాది మృతుల సంఖ్య 56కి చేరింది. ఉదయం 5:30 గంటల సమయంలో కొంత మంది వలసదారులు ఇంగ్లీష్ ఛానల్ దాటేందుకు టార్డిన్‌గెన్ నగరం నుంచి చిన్న పడవలో బయల్దేరారు. ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రతికూల వాతావరణం కారణంగా పడవ ప్రమాదానికి గురైంది. దీంతో వలసదారుల్లో కొందరు ఈత కొడుతూ ఒడ్డుకు చేరుకున్నారు. వీరిలో కొందరికి లైఫ్ జాకెట్లు సైతం లేవు. ఇదే సమయంలో ఇండియాకి చెందిన వ్యక్తికి గుండెపోటు రావడంతో చికిత్స అందించినప్పటికీ మరణించాడు. యూరప్‌లో పెరుగుతున్న కఠినమైన వలస నియమాలు, పెరుగుతున్న జెనోఫోబియా (విదేశీయుల పట్ల విద్వేషం) కారణంగా వసలదారులు ఉత్తరం వైపు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. యూకే ప్రభుత్వం వలసదారుల పట్ల కఠిన వైఖరితో ఉన్నప్పటికీ... చాలా మంది వలసదారులకు అక్కడ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉండటంతో పాటు మరిన్ని అవకాశాలు లభిస్తాయనే అభిప్రాయంతో వెళుతున్నారు.

## ఏఎన్ఆర్ జాతీయ అవార్డు అందుకున్న చిరంజీవి...


మెగాస్టార్ చిరంజీవి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ చేతులమీదుగా ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. 2024 సంవత్సరానికి గాను ఈ అవార్డును చిరంజీవికి ప్రకటించారు. అన్నపూర్ణ స్టూడియోలో ఈరోజు జరిగిన అక్కినేని జాతీయ పురస్కార వేడుకకు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఎన్ఆర్ జాతీయ పురస్కారాన్ని అమితాబ్... చిరంజీవికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవికి శాలువా కప్పి సన్మానించారు. మెగాస్టార్‌ను అమితాబ్ దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి మర్యాదపూర్వకంగా అమితాబ్ బచ్చన్ పాదాలకు నమస్కరించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి కుటుంబ సభ్యులు, నాగార్జున కుటుంబ సభ్యులతో పాటు సినీ రంగానికి చెందిన పలువురు హాజరయ్యారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నాగార్జున ఈ అవార్డును ప్రకటించారు.

## కుల గణన ఉంటుందా లేదా?



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది తొలి దశలోనే జనాభా లెక్కల ప్రక్రియ మొదలుకానున్నట్లు ప్రభుత్వ వర్గాలువ ఎల్లడించాయి. జాతీయ జనాభా రిజిస్టర్‌ను త్వరలోనే అప్‌డేట్ చేయనున్నారు. 2026 నాటికి జనాభా లెక్కల వివరాలను వెల్లడించనున్నారు. సాధారణ జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపడుతారా లేదా అన్న విషయంపై ప్రభుత్వ వర్గాలు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. 1951 నుంచి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కిస్తున్న విషయం తెలిసిందే. 2021లో కోవిడ్ వల్ల జనాభా లెక్కలింపు ప్రక్రియ జరగలేదు. అయితే జనాభా లెక్కింపుకు చెందిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కింపు ప్రారంభం కావడం వల్ల.. ఆ సైకల్ మారే అవకాశాలు ఉన్నాయి.. 2025 నుంచి 2035, ఆ తర్వాత 2035 నుంచి 2045 అన్న రీతిలో లెక్కింపు ప్రక్రియ మారుతుందని ఓ ప్రభుత్వ అధికారి వెల్లడించారు. జనాభా లెక్కింపు సమయంలో పౌరులను అడిగే 31 ప్రశ్నలను రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమీషనర్ తయారు చేశారు. ఇంటి యజమాని షెడ్యూల్ కులం, తెగకు చెంది ఉంటారా అనే ప్రశ్న వేయనున్నారు. ఓబీసీ జనాభాను తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కింపు తర్వాత పార్లమెంట్ నియోజవకర్గాల పునర్ విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని, దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలు చాలా వరకు సీట్లను కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు కొందరు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనాభా నియంత్రలో ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఒకవేళ జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్ విభజిస్తే, అప్పుడు ఆర్టికల్ 82కు సవరణ చేపట్టాల్సి ఉంటుంది.

## కెనడాలో టెస్లా కారు ప్రమాదం..




**టొరంటో:** కెనడాలోని ఒంటారియో ప్రావిన్సులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో నలుగురు భారతీయుల మృతిచెందారు. వాళ్లు ప్రయాణిస్తున్న టెస్లా ఎలక్ట్రిక్ కారు.. హైవేపై ఉన్న గార్డ్ రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ఆ మంటల్లో నలుగురు దగ్ధమైనట్లు తెలుస్తోంది. లేక్ షోర్ బౌల్‌వార్డ్ ఈస్ట్, చెర్రీ స్ట్రీట్ వద్ద గత గురువారం ప్రమాదం జరిగినట్లు టొరంటో పోలీసులు వెల్లడించారు. టెస్లా కారులో 25 నుంచి 32 ఏళ్ల మధ్య ఉన్న అయిదుగురు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. దీంట్లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. కారు అదుపు తప్పి గార్డు రెయిల్‌తో పాటు కాంక్రీట్ పిల్లర్‌ను ఢీకొట్టింది. కాంక్రీట్‌ను ఢీకొన్న తర్వాత కారులో భారీ స్థాయిలో మంటలు చెలరేగినట్లు పోలీసులు చెప్పారు. అధిక వేగం వల్లే ప్రమాదం జరిగినట్లు టొరంటో పోలీసు ఫిలిప్ సింక్లెయిర్ తెలిపారు. అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల ఓ మహిళ మాత్రం ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. ప్రమాద సమయంలో అటుగా వెళ్తున్న కెనడా పోస్టల్ ఉద్యోగి ఒకరు కాలుతున్న కారు నుంచి ఆమెను రక్షించాడు. నలుగురి మృతి పట్ల భారతీయ కౌన్సులేట్ విషాదాన్ని వ్యక్తం చేసింది. తన ఎక్స్ అకౌంట్‌లో ప్రమాదంపై రియాక్ట్ అయ్యింది. బాధిత కుటుంబాలతో టచ్‌లో ఉన్నట్లు భారతీయ కౌన్సులేట్ వెల్లడించింది.

## తొక్కిసలాటకు ముందు జరిగిందిదే.. సీసీటీవీ ఫుటేజ్ వెల్లడి



**ముంబై:** బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో ఆదివారంనాడు జరిగిన తొక్కిసలాటలో పది మందికి పైగా గాయపడటం తీవ్ర సంచలనం సృష్టించింది. రైల్వే శాఖ మౌలిక వసతుల కల్పన, భద్రతా ఏర్పాట్ల పైన ఆందోళనలు, విమర్శలు వెల్లువత్తాయి. తొక్కసలాటకు ముందు ఫ్లాట్‌ఫాంపై ఏమి జరిగిందో తెలిపే సీసీటీవీ ఫుటేజ్ తాజాగా వెలుగుచూసింది. అన్‌రిజర్వ్‌డ్ ట్రైను ఫ్లాట్‌ఫాం నుంచి కదలడానికి కొద్ది ముందు ప్రయాణికులు ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పోటీపడటం, ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళ పరిస్థితి తలెత్తింది. రైల్వే యార్డ్ నుంచి తెల్లవారుజామున 2.44 గంటలకు 22 బోగీల అన్‌రిజర్వ్‌డ్ బాంద్రా-గోరఖ్‌పూర్ అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రాగానే ఒక్కసారిగా ప్రయాణికులు రైలుఎక్కేందుకు పోటీపడ్డారు. దీంతో ఒక్కసారిగా గందరగోళం తలెత్తింది. పండుగ సీజన్లలో ప్రయాణికుల రద్దీ సహజంగానే ఉంటుంది. సీసీటీవీ కెమెరా సెక్యూరిటీ ఫుటేజ్ ప్రకారం, బాంద్రా టెర్మినస్ ఫ్లాట్‌ఫాం నెంబర్ 1 నార్త్ ఎండ్ వద్ద రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ తీవ్ర తోపులాటలో పలువురు ప్రయాణికులు పట్టు తప్పి కిందకు జారారు. రైలు ఇంకా పూర్తిగా ఆగకుండానే ప్రయాణికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో పలువురు గుంపులోనే చిక్కుకుపోయారు. రద్దీని నియంత్రించేందుకు భద్రతా సిబ్బంది ప్రయత్నించినప్పటికీ తగినంతగా సిబ్బంది లేకపోవడంతో పెద్దగా ప్రయోజనం లేకపోయింది. ప్రయాణికులు పలువురు డ్రమ్‌లు, భారీ లగేజీతో ఎక్కే ప్రయత్నం చేయడంతో మందు వారు వెనక్కి, వెనకి వారు ముందుకు అన్నట్టుగా తోపులాట చోటుచేసుకుంది. అయితే, తొక్కిసలాట విజువల్స్ మాత్రం ఆ ఫుటేజ్‌లో చూపించలేదు.

**130కి పైగా ప్రత్యేక రైళ్లు**

పండుగ సీజన్లలో వెస్ట్రన్ రైల్వే వివిధ ప్రాంతాలకు 130కి పైగా ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ముఖ్యంగా దీపావళి, ఛాత్ ఫెస్టివల్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్తరప్రదేశ్, బీహార్‌కు పలు రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఫ్లాట్‌ఫాంపై రద్దీని తగ్గించేందుకు, ప్రయాణికుల రాకపోకల సక్రమ నిర్వహణకు ఫ్లాట్‌ఫాం టికెట్ల అమ్మకాలను నియంత్రిస్తూ ముంబై సెంట్రల్, దాదర్, బాంద్రా టెర్మినస్, బోరివలి, వసై రోడ్డు, వాపి, వల్సద్, ఉదన, సూరత్ స్టేషన్లలో తగిన చర్యలు తీసుకున్నారు. చివరి క్షణంలో కంగారుపడటం కాకుండా బోర్డింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రైళ్ల షెడ్యూల్ సమయానికి గంట ముందే ప్రయాణికులు స్టేషన్లకు చేరుకోవాలని నార్తర్న్ రైల్వే కోరింది.

# నువ్వు మోసం చేయనిది ఎవర్ని..?

-మొదటిపేజీ తరువాయి

మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కరోనా కష్టకాలంలో కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఏడాదికి రూ. 2 వేల కోట్లు ఇచ్చారు కేసీఆర్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.




మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు.

**సీఎం రేవంత్ రెడ్డి వికృత రూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు : హరీశ్‌రావు**

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోంది. ధర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. కొత్త హామీల మాట అటుంచండి.. కేసీఆర్ మానవీయ కోణంలో పేదలు, ప్రజల కోసం తెచ్చిన పథకాను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించలేకపోతున్నారు. బతుకమ్మ చీరలు ఒకటి కాదు రెండు ఇస్తామన్నారు. కానీ అది కూడా ఇవ్వలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినప్పటికీ.. రైతుల కోసం రైతుబంధు అమలు చేసిండు కేసీఆర్. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రోడ్డెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం

-మొదటిపేజీ తరువాయి

అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొంత హడావుడి చేసినా? ఆ తర్వాత మళ్లీ మౌనం దాల్చారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని బీఆర్ఎస్సే ఆరోపిస్తోంది. పైగా నాలుగు వేల పెన్షన్ అమలులోకి రాలేదు. హైడ్రా, మూసీ గొడవ అయితే రెగ్యులర్ అయిపోయింది. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటన్న ది హాట్ టాపిక్గా మారింది. అధికార పార్టీకి టైమ్ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? కేసీఆర్మౌనం ఎందుకంటూ అధికార కాంగ్రెస్లో.. ఇటు బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత..కేటీఆర్, హరీశ్రావే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ప్రతీ రోజు పబ్లిక్లో ఉంటున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ప్రెస్ నోట్ కూడా రిలీజ్ చేయడం లేదు. దీంతో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి ఎప్పుడు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లోనే పడుకుంటున్నారని అధికార పార్టీ విమర్శలు చేస్తున్నా మౌనమే ఆయన సమాధానమవుతుంది. లేటెస్ట్ గా మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి బ్లాస్టింగ్ న్యూస్ ఉంటుందని.. దీపావళి లోపు ఏదో సంచలనం జరగబోతుందన్నట్లుగా స్టేట్మెంట్ ఇచ్చారు. దీనిపై కేటీఆర్ స్పందించారే తప్ప..కేసీఆర్ మౌనం వీడటం లేదు. ఎమ్మెల్యేల వలస నుంచి ఇప్పుడు పొంగులేటి వ్యాఖ్యల వరకు అధికార పార్టీ బీఆర్ఎస్ను ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నా..కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్న చర్చ గులాబీ పార్టీలోనూ జరుగుతోంది. అయితే వచ్చే ఎన్నికల వరకు బీఆర్ఎస్ను నడిపించేది కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరేనా అన్న డిస్కషన్ వస్తోంది. కేటీఆర్, హరీశ్రావుకే గులాబీ దళపతి పార్టీ బాధ్యతలు అప్పగించారని..వాళ్లే అంతా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. తప్పదు అనుకున్నప్పుడు మాత్రమే కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఓ చర్చ జరుగుతోందిమరోవైపు కేసీఆర్ మౌనం వెనక ఉన్న కారణాలపై పొలిటికల్ ఎనలిస్టులు ఎన్నో రకాలు విశ్లేషిస్తున్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని గులాబీ బాస్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే రాష్ట్రంలో ఎన్నో ఇష్యూస్ ఉన్నా విపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సైలెంట్గానే ఉంటున్నారని చెప్పుకొస్తున్నారు. గడువు ఇవ్వకుండా ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారట కేసీఆర్. మీడియా ముందు కనిపించకపోయినా ఫాంహౌస్ నుంచే పార్టీ నేతల ద్వారానే రాజకీయాలను నడిపిస్తున్నారు కేసీఆర్. సీఎం రేవంత్ రెడ్డి సహా నేతలంతా కేసీఆర్ టార్గెట్గా రెచ్చగొట్టేలా విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ నేతల ట్రాప్లో పడటం లేదు గులాబీ దళపతి. అయితే మరో మూడు నెలల్లో సార్ ఫీల్డ్లోకి దిగుతారని చర్చించుకుంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై డిసెంబర్ 7నాటికి ఏడాది పూర్తికానుంది. ఆ తర్వాతే కేసీఆర్ ప్రజా ఉద్యమాలకు మొదలుపెడుతారని అంటున్నారు. ఓ వైపు ప్రభుత్వ తీరుపై పోరాటం చేస్తూనే.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టే వ్యూహరచన చేస్తున్నారట కేసీఆర్. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27వరకు సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీల నియామకాన్ని పూర్తి చేసి..ఇక ప్రభుత్వ వైఫల్యాలపై కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా అమలు చేయని హామిలపై భారీ సభ నిర్వహించాలని కూడా గులాబీ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. సెంటిమెంట్లకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే కేసీఆర్ పీడ దినాలు అయిపోయాక సంక్రాంతి తర్వాత..ప్రజాక్షేత్రంలోకి దిగాలని నిర్ణయించుకున్నారట.

# పోలీస్ వర్సెస్ పోలీస్

**నల్గొండ :** కొండాపూర్ 8వ బెటాలియన్ ఎదుట పోలీసు కానిస్టేబుళ్ల ఆందోళన. డిచ్ పల్లి వద్ద రోడ్డుమీదికి వచ్చిన బెటాలియన్ కుటుంబ సభ్యులు. మామునూరులో నిరసన వ్యక్తం చేస్తున్న బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు.. ఇవి రెండు రోజులుగా మీడియాలో ప్రముఖంగా కనిపిస్తున్న, వినిపిస్తున్న వార్తలు. ఇక శనివారమైతే నల్గొండ జిల్లాలోని అనపర్తి బెటాలియన్ లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వివాదానికి కారణమైంది. నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబును అరెస్టు చేయాలని కానిస్టేబుల్ నిరసనకు దిగడం సంచలనాన్ని కలిగించింది. "శాంతియుతంగా మేము నిరసన తెలుపుతున్నాం. మా కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా మాట్లాడారు. నోటికి వచ్చినట్టు తిట్టారు. వెంటనే సైదాబాబును సస్పెండ్ చేయాలని" కానిస్టేబుల్ డిమాండ్ చేశారు. అయితే ఆ సమయంలో సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో బెటాలియన్ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ తర్వాత వారందరినీ అక్కడి నుంచి పంపించారు.. ఇలాంటి సంఘటనలు గత రెండు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో చర్చ మొదలైంది. రాష్ట్రంలోని వివిధ బెటాలియన్లలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబాలు "వి వాంట్ ఏక్ పోలీస్" డిమాండ్ చేస్తున్నాయి. గౌరవప్రదమైన పోలీసు ఉద్యోగంలో ఉన్నవారు కూలీలుగా మారుతున్నారని.. వారితో అధికారులు వెట్టిచాకిరి చేస్తున్నారని కానిస్టేబుళ్ల భార్యలు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల, డిచ్ పల్లి, మామునూరు, కొండాపూర్ వంటి ప్రాంతాలలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏక్ స్టేట్ ? ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగానే తెలంగాణ రాష్ట్రంలోనూ ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని.. తమ భర్తలకు వెట్టి చాకిరి నుంచి ముక్తి కల్పించాలని కోరుతున్నారు. వాస్తవానికి పోలీసులుంటే క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటారు. అలాంటి పోలీసులు ఆందోళనకు దిగడం నివ్వెర పరుస్తోంది. పోలీసుల్లో ఎన్నో విభాగాలు ఉంటాయి. అందులో బెటాలియన్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నక్సలైట్ల ఏరివేత లక్ష్యంగా బెటాలియన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అయితే తెలంగాణలో నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత బెటాలియన్ వ్యవస్థ ఒకప్పటిలాగా చురుకుగా పనిచేయడం లేదు. దీంతో వారిని వివిధ విధుల కోసం ప్రభుత్వం ఉపయోగిస్తోంది. అయితే పోలీసుల్లో మిగతా వారి కంటే ఎక్కువగా బెటాలియన్ విభాగంలో పనిచేసే వారికి జీతభత్యాలు అందేది బహిరంగ రహస్యమే. ఈ బెటాలియన్లో గ్రేహౌండ్స్ అనే విభాగానికి ఎక్కువగా చెల్లింపులు చేస్తారు. వీరికి ప్రత్యేకంగా భత్యాలు లభిస్తాయి. అయితే బెటాలియన్ లో పనిచేసే వారిని తరచూ వివిధ పోలీస్ స్టేషన్లు తిప్పడం.. సరిగ్గా సెలవులు ఇవ్వకపోవడం.. బెటాలియన్ లో జరిగే పనులు కూడా వారి ద్వారా చేయించడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళనకు కారణమవుతోంది. ఇటీవల కొన్ని బెటాలియన్ల పరిధిలో చావు డప్పులు కూడా కానిస్టేబుళ్లు చేయడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆగ్రహం తారస్థాయికి చేరింది. అందువల్లేవారు నిరసనకు దిగారు. ఏక్ స్టేట్ ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీసు విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతున్నారు. అయితే గత కొద్దిరోజులుగా బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళనలు తీవ్ర రూపు దాల్చాయి. వీటిని సహజంగానే ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి అనుకూల మీడియా ప్రధానంగా చూపిస్తోంది. దీంతో ఈ సమస్య ఒకసారిగా తీవ్రతను దాల్చుకుంది. మరోవైపు కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళనలను నియంత్రించడానికి ఇతర పోలీసులు రంగంలోకి దిగాల్సి వస్తుంది. ఫలితంగా పోలీసు వర్సెస్ పోలీస్ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కార మార్గంగా ప్రభుత్వం కానిస్టేబుళ్ళ బదిలీలను నిలిపివేసింది. సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని డిజిపి ప్రకటించారు.

**బెటాలియన్ పోలీసుల ఆందోళన ఎందుకు ఏక్ పోలీస్..**

ఏక్ పోలీస్.. అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయో పరిశీలిస్తే.. తెలంగాణలో మొత్తం 13 బెటాలియన్లు ఉన్నాయి. వాటిలో అధికారులు, సిబ్బంది కలిసి ఒక్కో బెటాలియన్‌లో వెయ్యి మంది వరకు ఉంటారు. సాధారణంగా పోలీస్ శాఖలో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు(ఏఆర్), స్పెషల్ పోలీసు విభాగాలు ఉంటాయి. నేర విచారణ, శాంతిభద్రతల పర్యవేక్షణ, నేర విచారణ, నేరాల నిరోధం, నేరస్తులను గుర్తించడం వంటి విధుల్లో సివిల్ పోలీసులు పనిచేస్తారు. ఇక బందోబస్తు విధులు నిర్వహించేది ఆర్మ్‌డ్ పోలీసులు. టీజీఎస్పీ పోలీసు సిబ్బంది శాంతిభద్రతల విధులు నిర్వహిస్తుంటారు. ఐదేళ్ల ఏఆర్‌లో పనిచేసిన తర్వాత తమను సివిల్‌లోకి మార్చాలని పోలీసులు కోరుతున్నారు. అయితే ఇందుకు రాష్ట్ర సర్వీస్ నిబంధనలు అంగీకరించవు. ఇక సెలవుల విషయంలో కూడా ఏఆర్ పోలీసుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. సివిల్ పోలీసులకు వారానికి ఒక రోజు సెలవు ఇస్తుండగా, ఏఆర్ పోలీసులకు మాత్రం మూడు వారాలకు ఒక రోజు సెలవు ఇస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న బెటాలియన్ పోలీసులకు ఇప్పుడు సెలవులు కూడా రద్దు చేయడంపై వారి కుటుంబాలు రోడ్డెక్కుతున్నాయి. ఉద్యోగులు ఎవరికీ లేని విధంగా టీజీఎస్పీ సిబ్బందికి సరెండర్ లీవులు, అడిషనల్ సరెండర్ లీవులు మంజూరు చేశారు. పండుగలు, సెలవుల సందర్భాల్లో టీజీఎస్పీ సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండడంతో వీరికి ప్రత్యేక సెలవులు ఉంటాయి. ఇక వేతనాలు, భత్యాలు, ఇతర రాష్ట్రాల పోలీస్ సిబ్బందితో పోలిస్తే అధికంగా ఉన్నాయి. భద్రత, ఆరోగ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. యూనిఫాం ధరించే పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. కానీ, బెటాలియన్ పోలీసులు కొందరు ఆందోళనతో ఆ శాఖకు మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. అన్నిరకాలుగా మిగతా పోలీసులకన్నా ప్రత్యేక సదుపాయాలు ఉన్నా.. సెలవుల విషయంలో పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కడం వెనుక పోలీసులు ఉన్నారని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే చర్యలకు ఉపక్రమించింది. 116 మంది బెటాలియన్ పోలీసులను విధుల నుంచి తప్పించింది.

## రాష్ట్రంలో బలహీన పడిన ఆవర్తనం..

-మొదటిపేజీ తరువాయి

అవకాశం లేదన్నారు. తెలంగాణతో పాటుగా ఏపీలోనూ వర్షాలు కురిసే అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో చల్లని గాలులు వీస్తూ.. క్రమంగా చలి పెరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే పగటి ఉష్ణగ్రోతలు విపరీతంగా పెరుగుతున్నాయి. కొన్ని జిల్లాల్లో అయితే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలకు కూడా చేరుకుంటున్నాయి. తీవ్రమైన వేడి గాలులు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఇక సాయంత్రం కాగానే వాతావరణం పూర్తిగా మారిపోతుంది. సాయంత్రం వేళల్లో, రాత్రి, తెల్లవారుజామున చలి తీవ్రత పెరుగుతోంది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 18 డిగ్రీల కనిష్ఠానికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఇలాంటి వాతావరణమే ఉంది.

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శిగా ఆయేషా మస్రత్, డెయిరీ కార్పోరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్గా ఎస్.దిలీప్ కుమార్, ఎస్సీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా ఎస్.క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్గా సుభద్రాదేవి, వికారాబాద్ డీఎఫ్ఓగా జి.జ్ఞానేశ్వర్‌లను బదిలీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మిని బదిలీ చేశారు. కొర్రా లక్ష్మికి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్గా అదనపు బాధ్యతలను అప్పగించారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. క్రీడాశాఖ సంచాలకులుగా సోనీ బాలదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఆయిల్ పామ్, వ్యవసాయ శాఖ మంత్రులను కలిశామని అన్నారు. ఇవాళ( భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ....తెలంగాణ మలేషియా మధ్య వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు.

**ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ...**

తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ ఫెడ్‌తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియాలో వెతికామని అన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా కోకో, వక్క, జాజికాయ, మిరియం సాగు చేయొచ్చని తెలిపారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలకు సబ్సిడీ ఇస్తామని అన్నారు. భారతదేశం ప్రతి ఏడాది లక్ష కోట్లు పైగా విలువైన వంట నూనెలు దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తే దిగుమతులు అవసరం లేదని అన్నారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగులో తెలుసుకున్న అంశాలు ఇక్కడ రైతులకు వివరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

**దిగుమతి సుంకం పెంపుతో...**

మరోవైపు.. దిగుమతి సుంకం పెంపుతో పామాయిల్ పండించే రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.14,392గా ఉండగా.. అది టన్నుకు రూ.1,500 నుంచి రూ.1,700 వరకు అదనంగా పెరిగే అవకాశం ఉందని, వెరసి మొత్తంగా ఒక్కో ఆయిల్ పామ్ గెల ధర రూ.16,500గా పెరిగే అవకాశం ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలి..**

తెలంగాణలో ప్రస్తుతం 44,400 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్‌పామ్ గెలలు దిగుబడి వస్తుందని తుమ్మల తెలిపారు. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో తెలంగాణలో పామాయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టడానికి అవకాశాలు మరింత మెరుగుపడ్డాయని వివరించారు. రైతులు పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలని తుమ్మల పిలుపునిచ్చారు. కాగా ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో రైతుల్లో నిరాశ నెలకొందని, ఈ పంట సాగు చేయాలనుకున్నవారిపై ప్రతికూల ప్రభావం చూపిందని అన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు అధిక ధరలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, దిగుమతి చేసుకుంటున్న ముడి పామాయిల్‌పై సుంకాన్ని పెంచాలని ఆ లేఖలో కోరారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌తోనూ తుమ్మల ప్రత్యేకంగా మాట్లాడారు. స్పందించిన కేంద్రం తాజాగా సుంకాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఒక్కటైన శ్రీనివాసులు...

**కరీంనగర్ :** శ్రీనివాస్ పేరుగల వారంతా ఏకతాటిపైకి వచ్చారు. కరీంనగర్ కు చెందిన వుట్కూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో మిత్రబృందంగా ఏర్పడ్డారు. శ్రీనివాస్ పేరుతో పదిమందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఆ పేరు గల వారిని అందులో చేర్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4800 మంది శ్రీనివాసులు అయ్యారు. మూడు వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి మానవ సేవే మాధవ సేవగా భావిస్తు సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి (టిఎస్ఎస్ఎస్) రిజిస్టర్ చేసి ఏడాది పూర్తైన సందర్భంగా కరీంనగర్ లోని టిటిడి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియా బాధితల కోసం వందమంది రక్తదానం చేశారు. ఎస్పీ స్థాయిలో ఉన్న కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రక్తదానం శిబిరాన్ని ప్రారంభించగా వందమంది శ్రీనివాసులు రక్తదానం చేశారు. రక్త ధానమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. శ్రీనివాస్ పేరు గలవారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 4800 మంది ఉన్నట్లు గుర్తించారు. ఏపీ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో 12 వేల మంది శ్రీనివాసులు ఉన్నట్లు భావిస్తున్నారు. వారందరినీ టిఎస్ఎస్ఎస్ లోకి చేర్పించి రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. శ్రీనివాస్ పేరు గల వారు పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయుత అందించాలని, అదేవిధంగా సాటి మనిషికి సహాయపడే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. శ్రీనివాస్ పేరు గలవారు వివిధ రంగాల్లో ఉన్నారు. డాక్టర్లు ఇంజనీర్లు, ఉద్యోగులు, వ్యాపారులు,దినసరి కూలీలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు ఇలా శ్రీనివాస్ నామధేయం గల వారందరిని టిఎస్ఎస్ఎస్ గొడుగు కిందకు తెచ్చేందుకు వుట్కూరి శ్రీనివాసరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు సమావేశానికి హాజరైన శ్రీనివాసులు. రాబోయే రోజుల్లో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, పేదలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా 3000 మందితో సమావేశం నిర్వహించిన శ్రీనివాసులు వచ్చే ఏడాది వరకు 10000 మంది శ్రీనివాసులతో సమావేశం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని నిర్వాహకులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆచార్య దైవజ్ఞ శ్రీనివాస్ కాళేశ్వరం గారి ఆలోచనకు అనుగుణంగా శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో శ్రీనివాస్ నామదేయులు ఒక్క వేదిక పైకి రావడం గొప్ప విషయమన్నారు పిటిసి ప్రిన్సిపల్ శ్రీనివాస్. దీనిని ముందుకు తీసుకుపోవడానికి మన ఆరోగ్యం మన చేతులో అనే నినాదంతో చిరుధాన్యాలను ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్నారు.

## పండ్ల దుకాణం పై దూసుకెళ్లిన కారు..
## తప్పిన పెను ప్రమాదం

**నల్గొండ :** నేరేడుచర్ల లోని ప్రధాన చౌరస్తాలో ఆదివారం రాత్రి మిర్యాలగూడ నుండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంగా వస్తు ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణంపై కి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో పండ్ల దుకాణం వద్ద నలుగురికి గాయాలయ్యాయి. వారిని హుటాహుటిన 108 లో ఆసుపత్రికి తరలించారు. పొనుగోడుకు చెందినదిగా అనుమానిస్తున్న వాహనం ప్రధాన కూడలి వద్ద జనసంచారం రద్దీగా ఉన్న సమయంలో వేగంగా రావడం.. పండ్ల దుకాణం పైకి దూసుకు వెళ్లడం..పక్కనే స్ట్రీట్ ఫుడ్ నిర్వహిస్తున్న ప్రాంతంలో పదుల సంఖ్యలో జనం అల్పాహారం స్వీకరిస్తున్న సమయంలో ఇలా జరగడంతో స్థానికులు ఆందోళన చెందారు. అయితే తృటి ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పండుగ సీజన్ కావడం ప్రధాన చౌరస్తా వద్ద పోలీసులు నియమించకపోవడంతో తర చుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

# ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి





**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా..**
**తెలంగాణ రాష్ట్రంలో రూ.8,300 కోట్ల పెయింటింగ్ స్కాలర్షిప్ బకాయి..**
**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గేట్ కి వినతి పత్రం..**
**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్ డిమాండ్..**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్28(సూర్యరేఖ)** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేకపోతే మిలిటెంట్ పోరాటాలు తప్పవని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ డిమాండ్ చేశారు.ఇబ్రహింపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవనం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ, ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యజమాన్యాలు స్వయంగా కళాశాలలు మూసివేసి ఆందోళనలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు వెళ్లాలంటే స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదని ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని కళాశాల యజమాన్యాలు విద్యార్థుల ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద,మధ్యతరగతి విద్యార్థుల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని పేర్కొన్నారు.కనీసం వినతి పత్రం తీసుకోవడానికి కూడా స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం దుర్మార్గమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా అందుబాటులో లేకపోతే విద్యార్థులకు చెప్పుకోవాలని ప్రభుత్వాన్ని విమర్శించారు.




కాబట్టి ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీల్ పేపర్స్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యేలను మంత్రులను ఎక్కడికి వచ్చిన అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల శ్రీకాంత్ , ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశీ,ఏర్పుల తరంగ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విప్లవకుమార్,నాయకులు లక్ష్మణ్,మధు,సంపత్, సందీప్ విక్కీ,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వి తప్పుడు ఆరోపణలు

**హైదరాబాద్ :** మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోకుండా చేసేందుకే తప్పుడు ఆరోపణలు చేశారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరో?పించారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే అన్నీ పక్కన పెట్టి అనవసరమైన విషయాలపై ప్రభుత్వం శ్రద్ధ చూపుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డెవలప్మెంట్ పక్కన పెట్టి డివెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు పార్టీ చేసుకుంటే రేవ్ పార్టీ, డ్రగ్స్ దొరికాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీపై బట్ట కాల్చి వేయడమే కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఖరి అని విమర్శించారు.

## యువకుడి దారుణ హత్య

**మేడ్చల్ :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజ్ కుమార్(21) అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి పంచశీల కాలనీలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఉన్న కంపనీలో లేత్ మెషిన్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. పంచశీల కాలనీ పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సహకారంతో మృతుడిని రాజ్ కుమార్ గా గుర్తించారు. రాజ్ కుమార్ గొంతు పై, పొట్ట భాగంలో పదునైన ఆయుధంతో దాడి చేసి దుండగులు హత్యకు పాల్పడ్డారు, మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ నరసింహ రాజు తెలిపారు.

## విజయమ్మ ఈ గొడవలను ఆపాలి

**హైదరాబాద్ :** మాదాపూర్ తన నివాసంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆస్తుల విషయంలో జగన్, షర్మిల బహిరంగ లేఖలతో రోడ్డేక్కారు. నేను జనసేనాలోకి వచ్చినా, నాకు రాజకీయ భిక్ష పెట్టింది రాజశేఖర్ రెడ్డి.40 ఏళ్లు రాజశేఖర్ రెడ్డి హుందాగా రాజకీయాలు చేసారు. మేము ఆర్థికంగా బలపడ్డాము అంటే కారణం విజయమ్మ. చంద్రబాబు, కూటమి చేస్తుంది అనడం కరెక్ట్ కాదు..మాకు ఏం అవసరం. కుటుంబ తగాదాని కూటమి కి అంటగడుతున్నారని ఆరోపించారు. విజయమ్మ ఈ గొడవలకి ఫుల్ స్టాప్ పెట్టాలి. విజయమ్మ నే జడ్జిమెంట్ ఇవ్వాలి.రాజశేఖర్ రెడ్డి కుటుంబం ఆస్తుల కోసం రోడ్ ఎక్కడం బాధగా ఉంది. ఆడబిడ్డ కంట తడి పెట్టడం మంచిది కాదు. వైవి సుబ్బారెడ్డి, సాయిరెడ్డి పెద్ద మనషులుగా సర్దుబాటు చేయాలి. సమస్యను జటిలం చేసి వైఎస్ కుటుంబం పరువును బజారుకీడుస్తున్నారు. షర్మిల, జగన్ ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. నేను వైసీపీ లో ఆస్తులు సంపాదించుకొని జనసేన లోకి వెళ్లాను అని ప్రచారం చేస్తున్నారు. నేను వైసీపీ లో ఆస్తులు పోగొట్టుకున్నాను తప్ప సంపాదించుకోలేదు.. ఇది జగన్ కి కూడా తెలుసు. నేను ఆస్తులు అమ్ముకున్నాను. నన్ను ఎలక్షన్ ముందే జనసేనలోకి తీసుకోవాలని అనుకున్న అని పవన్ కళ్యాణ్ అన్నారు. నేను మరల వెనక్కి వెళ్ళిపోతున్నాను అని సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు. జగన్ కోసం నా మంత్రి పదవని వదులుకున్నానని అన్నారు.

## గూడూరు శ్రీనివాస్ కు చేనేత కార్పొరేషన్ చైర్మెన్ పదవిని కట్టబెట్టాలి..

**ప్రభుత్వ సలహదారు వేం నరేందర్రెడ్డిని కోరిన మస్న రవికుమార్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 28** నిరంతరం ప్రజల కోసం పని చేసే గూడూరు శ్రీనివాస్ కు చేనేత కార్పొరేషన్ చైర్మెన్ పదవిని కట్టబెట్టాలని రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్ ప్రభుత్వ సలహదారు వేం నరేందర్రెడ్డిని కోరారు.ఈ మేరకు ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వేం నరేందర్రెడ్డిని కలిశారు. అనంతరం మస్న రవికుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతరం ప్రజల పక్షాన పని చేసిన గూడూరు శ్రీనివాస్ సేవలను గుర్తించాలన్నారు. ఆయనకు చేనేత కార్పొరేషన్ చైర్మెన్ పదవిని కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఆయనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, కాంగ్రెస్ పార్టీ ఐకమత్యమే లక్ష్యంగా పని చేస్తున్నారని వివరించారు.ఈ



కార్యక్రమంలో టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి సత్య సాయి బాబు,కొంగ కరుణశ్రీ,బొల్లా వెంకటేష్, కొంకతి ఆంజనేయులు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..



**జిల్లా కలెక్టర్ మనో చౌదరి**

**సిద్దిపేట,అక్టోబర్ 28(సూర్యరేఖ)** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి వినతులను స్వీకరించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 19 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ బదిలీ..



**సిద్దిపేట,అక్టోబర్28(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో బదిలీలో భాగంగా సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన స్థానంలో చీఫ్ ఎలక్ట్రోరల్ కార్యాలయం లో ఎస్ జిడిసిగా పనిచేస్తున్న అబ్దుల్ హమీద్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గజ్వేల్ ఆర్డీవో గా పనిచేస్తున్న బన్సీలాల్ ను, కొల్లాపూర్ ఆర్డీవో గా బదిలీ చేసి,ఆయన స్థానంలో వివిఎల్ చంద్రకళ గజ్వేల్ ఆర్డీవో గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం..

**ప్రతిభను వెలికితీసేందుకే ఆటల పోటీలు..**




**చేగుంట,అక్టోబర్28(సూర్యరేఖ)** గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసీ వారిని ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి అన్నారు.చేగుంట మండల కేంద్రంలో సిసిఎల్ 3 టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ప్రముఖ సంఘ సేవ కర్త అయిత పరంజ్యోతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ టోర్నమెంట్లో మొత్తం పది టీంలు పాల్గొన్నాయి. ఇందులో రెండు టీములు ఫైనల్ కు చేరుకోగా అందులో మొదటి బహుమతి రైజర్ క్రికెట్ టీం, వడియారం టీమ్ లు గెలుపొందగా రెండో బహుమతి డిష్ రాజు టీం గెలుపొందింది. మొదటి బహుమతిగా రూ.30 వేలు, రెండవ బహుమతిగా రూ.20 వేలు,కన్సోలేషన్ బహుమతి రూ.5 వేల నగదుని అయిత పరంజ్యోతి అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద క్రీడాకారులు ప్రోత్సహించినట్లయితే జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్నారు.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2కె రన్ ఉత్సాహకంగా పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు,వాకర్స్. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమలు చెపడుతున్నామని,అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని, మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్,వ్యాయామం, యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 2కె రన్ లో ప్రజలు, విద్యార్థులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. 2కె రన్ లో అందరితో పాటుగా పాల్గొని పూర్తి చేసిన ఇద్దరు మహిళలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి అందరూ ఆదర్శంగా తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో అధనవు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు యాదగిరి, రమేష్, ఎస్సై లు,పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, పాలిటెక్నిక్ విద్యార్థులు, పట్టణ యువత వాకర్స్ పాల్గొన్నారు.

## మోమోస్ తిని ఒకరు మృతి పలువురికి అనారోగ్యం

**హైదరాబాద :** మోమోస్ తిని ఒకరు మృతి చెందాడమే కాకుండా దాదాపు 50 మంది ఆసుపత్రి పాలైన సంఘటన బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంది నగర్, సింగాడి బస్తి, గౌరీ శంకర్ కాలని లో శుక్రవారం జరిగిన సంతల్లో మొమోస్ విక్రయించారు. సింగాడ కుంట బస్తికి చెందిన రేష్మ బేగం(31) తో పాటు ఆమె పిల్లలు మోమొస్ తిన్నారు. వీరితో పాటు ఆయా బస్తీల్లో ని దాదాపు 50 మందికి పైగా వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలోనే వీరంతా బంజారా హిల్స్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో ఉన్న పలు ఆసుపత్రులలో చేరారు. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. దాదాపు పది మందికి పైగా మైనర్లు ఉన్నారు. సింగారకుంట బస్తికి చెందిన రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించదంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందింది. పవన్ కుమార్ తల్లి ఇద్దరు ఆస్పత్రిలో ఉన్నారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరినీ బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలువురి బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్ తో పాటు వాటిలోకి ఇచ్చే మయోనీజ్, మిర్చి చట్నీల కారణంగా ఈ సమస్య ఏర్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## కారు బోల్తా..డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**రంగారెడ్డి :** గచ్చిబౌలి హెచ్ సీయూ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సును ఓవర్ టేక్ చేయ బోయి ఆటోని ఢీకొని అదుపుతప్పిని స్విఫ్ట్ కారు పల్టి కొట్టింది. డ్రైవర్ కారులో ఇరుక్కున్నాడు. కారులో ఉన్న డ్రైవర్ ను అతికష్టం మీద బయటకు తీసారు. ప్రమాద జమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా వుండడంతో చికిత్స నిమిత్తం బీరంగూడ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కారులోని వ్యక్తులు ఫుల్ గా మద్యం సేవించినట్లు అనుమానిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు..





**బెల్లంపల్లి,అక్టోబర్28(సూర్యరేఖ)** రామగుండం కమిషనర్ ఎన్.శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు.మందమర్రి సర్కిల్ పరిధిలో గతంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ లను నేషనల్ హైవే అధికారులతో పాటు పరిశీలించారు.జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు,సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ,శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్,నేషనల్ హైవే అధికారులు సునీల్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం అందించిన బెల్లంపల్లి ఆసుపత్రి పరిరక్షణ కమిటీ



**బెల్లంపల్లి,అక్టోబర్28(సూర్యరేఖ)**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,బలరాం నాయక్,శ్రీరాంపూర్ బంగ్లో ఏరియాకి వచ్చిన సందర్భంగా బెల్లంపల్లి,సింగరేణి ఏరియా, ఆసుపత్రి పరిరక్షణ కమిటీ వారిని కలిసి ఏరియా హాస్పిటల్ స్థితిగతులపై వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ. సెప్టెంబర్ 30 వరకు డాక్టర్లను నియమించి పూర్వ వైభవం తీసుకొస్తాం అన్న మాట ఇంతవరకు అమలు జరగలేదన్నారు. గత మూడు నాలుగు దశాబ్దాల మెయిన్ ఏరియా ఆసుపత్రిలతో పాటు ఐదు డిస్పెన్సరీలను కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య చికిత్సలు అందించిన బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి,సింగరేణి యజమాన్యం 200 పడుకలుగా ఉన్న ఆసుపత్రి వార్డులను మూసివేసి ఎమర్జెన్సీ వార్డుని జనరల్ వాట్స్ గా మార్చి వైద్య సేవలు అందకుండా చేశారని మండిపడ్డారు.అవుట్ పేషెంట్లను కూడా తక్కువగా చూపిస్తూ పూర్తిగా డిస్పెన్సరీ స్థాయికి దిగజార్చి రిటైర్డ్ కార్మికులకు ఇప్పుడు పని చేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు వారి కుటుంబాలకు వైద్య సేవలను అందకుండా చేసే కుట్రలను బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ వ్యతిరేకిస్తుందని తెలిపారు.ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల డాక్టర్లను జనరల్ ఫిజీషియన్లను నియమించాలని, స్పెషలిస్ట్ డాక్టర్ డాక్టర్లను పోరా మెడికల్ సిబ్బందిని నియమించి 12,000 మందికి వైద్యం అందిస్తున్న హాస్పటల్ కు సరిపడా కనీసం బీపీ షుగర్ లాంటి జబ్బులకు కూడా మందు గోలీలు ఇవ్వలేనటువంటి పరిస్థితికి సింగరేణి యజమాన్యం ఆసుపత్రికినీ దిగజార్చిందని తెలిపారు.సరియైన ఫార్మాసిస్టులను, అలాగే సింగరేణి హాస్పిటల్ కు పూర్వవైభవం తీసుకురావాలని తెలిపారు.బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కోసం పాటుపడాలని,సీఎన్ఎండి ని విన్నవించడం జరిగిందన్నారు.ఆయన సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని,డాక్టర్లను కూడా నియమిస్తామని వారు జేఏసీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.మణి రామ్, సింగ్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టి.ఎన్. టి.యు సి ప్రధాన కార్యదర్శి,సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు మీరేటి రాజన్,ఏఐ ఎఫ్టీయూ నాయకులు పోచమల్లు,ఎస్ జి కె ఎస్ నాయకులు, అంబాల మహేందర్,రెడ్ స్టార్ నాయకులు గోగర్ల శంకర్,ఏ.సుధాకర్,జస్పాల్ సింగ్,చందు,ఎలిగేటి మల్లేష్,ఖదీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ నూనె గింజల పరిశోధనల సమీక్షా సమావేశం







**రాజేంద్రనగర్,అక్టోబర్ 28** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతీయ నూనె గింజల పరిశోధనల సమీక్ష,ప్రణాళికల రూపకల్పనకు ఉద్దేశించిన రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం వాటర్ టెక్నాలజీ సెంటర్ లో ప్రారంభం అయింది.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కుసుమ,అవిసెలు పంటలపై పరిశోధనలు చేస్తున్న ప్రముఖ శాస్త్రవేత్తలు 150 మంది పాల్గొని వివిధ పరిశోధన అంశాలు,భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై కూలంకుషంగా చర్చించారు.ఈ కార్యక్రమంను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంకు డా.టి.ఆర్.శర్మ అధ్యక్షత వహించి ప్రస్తుతం ఇండియా రూ.1.7 లక్షల కోట్లలు వెచ్చించి నూనెలని దిగుబడి చేసుకుంటున్నదని,దీని తగ్గించడానికి జాతీయ నూనె గింజల మిషన్ ని భారత ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.కావున మనం చేసే పరిశోధనలు నూనె గింజ పంటల సాగును పెంచి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.ముళ్ళు లేని కుసుమ రకాలను వృద్ధి చేయాలన్నారు.అన్ని పరిశోధన సంస్థలు సంయుక్తంగా పరిశోధనలు చేయడం వల్ల కుసుమ,అవిసెలలో చాలా నూతన రకాలను వృద్ధి చేయడం జరిగిందని శర్మ వివరించారు.ఈ సందర్భంగా డా.సంజీవ్ గుప్త మాట్లాడుతూ చాలా ప్రాంతాలలో కుసుమ, అవిసె పంటలకు ప్రాముఖ్యత పెరిగిందన్నారు.ముఖ్యంగా ఈ నూనె గింజల పంటలలో లైనోలేనిక్ ఆసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అన్నారు.కానీ ఈ పంటల సాగు ఇంకా పెంచి రైతులకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. డా.మాథూర్ గత సంవత్సరం కుసుమ,అవిసెలలో చేపట్టిన పరిశోదన ఫలితాలను క్లుప్తంగా వివరించారు.అనంతరం డా.జెల్లా సత్య నారాయణ మాట్లాడుతూ...వ్యవసాయ విశ్వవిద్యాలయం చాలా వరకు కుసుమ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంను అందిస్తుందన్నారు.విశ్వ విద్యాలయం చీడ పీడలను తట్టుకునే రకాలను వృద్ధి చేయడమే కాకుండా కుసుమ నూనె కూడా ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కుసుమ, అవిసెలు సాగు చేస్తున్న రైతులను సన్మానించారు.డా. సి.సుధాకర్ ( ప్రధాన శాస్త్రవేత్త ) సమన్వయ కర్తగా వ్యవహారించి ప్రారంభ సమావేశంలో ముగింపు ఉపన్యాసం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రతినిధులు,ప్రధాన శాస్త్రవేత్తలు,వివిధ రాష్ట్రాలకు చెందిన 150 మంది శాస్త్రవేత్తలు,విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు,4 డిఎలు,పిఆర్సిని ప్రకటించాలని కోరుతూ శివంపెట్ తహసిల్దార్ వినతి పత్రం..



**శివంపెట్,అక్టోబర్28 (సూర్యరేఖ)** పెండింగ్ బిల్లులు,4డిఎ లు,పిఆర్సిని ప్రకటించాలని, కోరుతూ శివంపెట్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఉద్యమ కార్యాచరణను ఉపాధ్యాయ సంఘ పక్షాన శివ్వంపేట మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకటరామా రావు,జిల్లా కార్యదర్శి యం.శేఖర్, తపస్ శివ్వంపేట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండల్ రెడ్డి,రాజు లు, ఉపాధ్యాయులు అభిలాష్,రాములు,శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, రాజేంద్రప్రసాద్, నర్సింలు ఉపాధ్యాయినులు అర్చన, స్వప్న, మానస, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన ఆకునూరి మురళి..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 28** తెలంగాణా రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని మర్యాదపూర్వకంగా కలిసారు. సోమవారం ఉదయం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలోని ఉపకులపతి కార్యాలయంలో వీరి భేటీ జరిగింది.రాష్ట్రంలోని విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలపైన వీరిరువురూ చర్చలు జరిపారు.

**విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్..**

విజిలెన్స్ అవేర్ నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేసారు.ఉపకులపతి ఆల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో బోధన,బోధనేతర సిబ్బంది,ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఈ అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేసారు.

## గంజాయి అమ్ముతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్..



**బెల్లంపల్లి,అక్టోబర్ 28(సూర్యరేఖ)** కాసిపేట పోలీస్ స్టేషన్ లో గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోమవారం సమయంలో ఎస్ ఐ శ్రీనివాస్ మందమర్రి పెట్రోలింగ్ చేస్తూండగా కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుబ్బగూడెం గ్రామ శివారు నీలగిరి చెట్లలో కోమటి చేను గ్రామానికి చెందిన ఇద్దరు,మంచిర్యాల చెందిన ఒక వ్యక్తి నిషేధించబడ్డ గంజాయిని దుబ్బగూడం నీలగిరి చెట్ల క్రింద అమ్ముతుండగా ఉదయం 10 గంటల సమయంలో వారిని పట్టుకుని విచారించగా నిందితులో వారి నేరాన్ని ఒప్పుకున్నారు.కోమటిచేను గ్రామానికి చెందిన ఏ-1 జాడి దిలీప్(23)తండ్రి ప్రకాష్. కోమటి చేను గ్రామానికి చెందిన ఏ-2 జాడి మొగిలి(33), శ్రీశ్రీనగర్ మంచిర్యాలకు చెందిన ఏ-3 రామటింకి మధుకర్(28) లను అరెస్టు చేసి వారి నుంచి 90 గ్రాముల గంజాయి,ఒక స్కూటీ,రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.వీరిపై కాసిపేట పోలీసు స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని, కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారం 8712656571 అందించాలన్నారు.అలాగే గంజాయి సేవించే వారిపై, గంజాయి అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



**శివంపేట్,అక్టోబరు28(సూర్యరేఖ)** శివంపేట మండలం గోమారం గ్రామంలో ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని రైతులకు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,తాజా మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్,మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు చంద్ర గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**నిజాంపేట,అక్టోబర్28(సూర్యరేఖ)** మండలం రాంపూర్ గ్రామంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,కు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,గౌస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే తిరుమల ఆలయ దేవస్థాన మాజీ చైర్మన్ ఆకుల మహేందర్ తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,భాస్కరరావు,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి,డైరెక్టర్ అబ్దుల్ అజీజ్,రంజిత్ గౌడ్, దుబ్బ రాజాగౌడ్,కేశల యాదగిరి, అంజాగౌడ్, వెంకటస్వామిగౌడ్, శ్రీనివాస్ గౌడ్,విజయ్,బజార్ స్వామిగౌడ్,రెడ్డిశెట్టి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరితాడు మాయం చేస్తున్న నరేష్..








**అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన..**
**ఎస్సై మహమ్మద్ గౌస్**
**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్**

**కౌల్చారం,అక్టోబర్ 28(సూర్యరేఖ)** అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మహమ్మద్ గౌస్,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.సోమవారం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కౌల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాల,బాలికల గురుకుల పాఠశాలలో కస్తూర్బా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ- సైన్సు-మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై మహమ్మద్ గౌస్,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ...సమాజంలోనిమూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని,దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు,భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తారసింగ్, ప్రిన్సిపల్స్,పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు 4 డీఏలను వెంటనే చెల్లించాలి..

**తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**చేగుంట,అక్టోబర్28(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కేంద్రాల వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యాచరణలో భాగంగా చేగుంట మండల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే పిఆర్సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ ను రద్దు చేయాలని,317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, జీపీఎఫ్,సరెండర్, మెడికల్,పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు,ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే అమలు చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్,తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్, సుమతి, యాదగిరి, సిద్ధి రాములు, రాజేశ్వర్, రఘుపతి, మండల బాధ్యులు, సరస్వతి, వసంత, శారద, ఉమామహేశ్వరి, ఉమాదేవి, విజయలత, రమ, రమాదేవి, వసంత, రజనీదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నార్కోట్ టెస్టులకు సిద్ధంగా ఉండాలి..

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,అక్టోబర్ 28(సూర్యరేఖ)** హైదరాబాద్ శివారులోని జాన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ కేటీఆర్ ను నార్కోటిక్ టెస్టులకు సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. కేటీఆర్ బావమరిది పాకాల రాజేంద్రప్రసాద్ ఫామ్ హౌస్ లో దొరికిన లిక్కర్ డ్రగ్స్ అమ్మాయిలు అబ్బాయిల వివరాలు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని షబ్బీర్ అలీ అన్నారు. పాకాల రాజేంద్రప్రసాద్ డ్రగ్స్ తో అడ్డంగా దొరికిపోయి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని షబ్బీర్ అలీ ఆరోపించారు.జన్వాడ ఫామ్హౌసుకు విదేశీ మద్యం ఎలా వచ్చిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కెసిఆర్ కుటుంబానికి వేలకోట్లు ఎలా వచ్చాయని కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులపై విచారణ జరపాలని ఆయన అన్నారు.త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందు పెడతామని షబ్బీర్ అలీ తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలకు అండగా నిలిచిన కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,అక్టోబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన ఉడుత సత్తయ్య,బోయిని రమేష్,లు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇరువురి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి,రమేష్ కు రూ.5 వేలు,సత్తయ్యకు రూ. 2500 మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వుడెం లక్ష్మారెడ్డి,బత్తుల సుదర్శనం,నీలం సుధాకర్,బిక్షపతి,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**నిజాంపేట,అక్టోబర్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం రామయంపేట సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని,దళారులకు నమ్మి మోసపోవద్దని, రైతులు ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సులోచన వెంకటస్వామిగౌడ్,డైరెక్టర్ పారిపాటి సుధాకర్ రెడ్డి,జెల్లా లక్ష్మణ్ గౌడ్,గ్రామ కార్యదర్శి చంద్రహాస్, దుబ్బరాజాగౌడ్, అంజా గౌడ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేసిన యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి



**అందోల్,అక్టోబర్ 28 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు వీరాంష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తన స్వగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్,పెన్ను ప్యాడ్స్ లు పంపిణీ చేసారు.చంద్రశేఖర్ రెడ్డి కుమారుని పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల నాకు చాలా సంతోషంగా ఉందని,పిల్లల కోసం నాకు తోచిన సాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,అలాగే నా సంత గ్రామంలో నా కొడుకు జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు

## నేడు వరిగుంతం రైస్ మిల్ వేలం..

**తహసిల్దార్ గఫర్ మియా**



**కౌల్చారం,అక్టోబర్28(సూర్యరేఖ)** మండల వరిగుంతం గ్రామ పరిధిలోని శ్రీదర్ గుప్త రైస్ మిల్ నిర్మాణంలో ఉన్నది వ్యవసాయేతర భూముల గార్డెన్ యజమాని అయిన రూ.57,17,73,760/- ( యాభై ఏడు కోట్ల పదిహేడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల అరవై)కి రెవిన్యూ బకాయిలు చెల్లించ వలసి ఉండగా అట్టి రైస్ మిల్ భూములను ఈనెల 29 తేదీ మంగళవారం (ఉన్నది ఉన్నటుగానే) ఈ క్రింద చూపిన స్థలం సమయములో బహిరంగ వేలం ద్వార విక్రయించ బడుతుంది.ఇట్టి భూమి/రైస్ మిల్ అత్యధిక బిడ్ నమోదు చేసినవారికి చెందుతుంది.తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం11 లకు వేలంలో పాల్గొనే ప్రతి వ్యక్తి రూ. 10,00,000(పది లక్షల రూపాయలు),(ఒక్క స్థిరస్తికి గాను) చొప్పున మొత్తాని మండల్ రెవెన్యూ ఆఫీసర్ కుల్చారం పేరుపై డీడీ ద్వారా లేదా ఆర్టీజీఎస్ ద్వారా బ్యాంక్ ఖాతా నంబర్ 62004229242 కోడ్ నంబర్ 20508 బ్రాంచ్ రంగంపేట్ యందు జమ చేయాలనీ తహసీల్దార్ గఫార్ మియా తెలిపారు.

# శంకర్‌పల్లిలో జిఎం విజేత సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే యాదయ్య







**శంకర్‌పల్లి,అక్టోబర్ 28 (సూర్యరేఖ)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి చేవెళ్ల రోడ్డులో సోమవారం జిఎం విజేత సూపర్ మార్కెట్ ను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే యాదయ్యలు కలిసి రిబ్బన్ కట్ చేసి లంచనంగా ప్రారంభించారు. అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణ ప్రజలు సూపర్ మార్కెట్ ను వినియోగించుకోవాలని కోరారు.సూపర్ మార్కెట్ కు వచ్చే కస్టమర్లకు సరసమైన ధరలకు వస్తువులను అమ్మాలని సూచించారు.సూపర్ మార్కెట్ యాజమానులు గోవింద్ రెడ్డి,చంద్రయ్య,సుధాకర్ రెడ్డి,మల్ రెడ్డిలను ఎంపీ,ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.షాపు యజమానులు ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.షాపు యజమానులు మాట్లాడుతూ...పట్టణ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సూపర్ మార్కెట్‌ను ప్రారంభించామని పేద, మధ్యతరగతి వారికి అన్ని రకాల కిరాణా,జనరల్ వస్తువులు దొరుకుతాయని పేర్కొన్నారు. సూపర్ మార్కెట్‌లో రూ.5 వేల వస్తువులు కొనుగోలు చేసినచో స్కూటీ కూపన్,రూ. 2500 వస్తువులు కొనుగోలు చేసినచో రిఫ్రిజిరేటర్ కూపన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, మండల,మున్సిపల్ బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు రూ.4016 వేల జీవన భృతి ఇవ్వాలి





**కామారెడ్డి,అక్టోబర్ 28 సూర్యరేఖ)** బీడీ కార్మికులకు రూ.4016 వేల జీవన భృతి ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. సోమవారం కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో జీవన అభివృద్ధి కోసం మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించి దోమకొండ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం వెంకట్ మాట్లాడుతూ...గత వారం రోజులుగా కామారెడ్డి నియోజకవర్గంలో వేలాదిమంది బహుజన కులాలకు చెందిన బీడీ కార్మికులు జీవన భృతి చెల్లించాలని ఆందోళనలు చేస్తుంటే స్థానిక ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ జరిగే ఉద్యమంలో బీడీ కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ సీతారాములు మాట్లాడుతూ...బీడీ కార్మికులకు ఈ మాత్రం హక్కులు ఉన్నాయంటే అది బీడీ కార్మికుల సమరశీల పోరాటాల వల్లనే తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దయ తలచి ఇచ్చిన కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రూ. 4,016 వేల జీవన భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో స్థానిక ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించ తప్పదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టియు నాయకులు గంగాధర్, నాంపల్లి శంషు దుర్గయ్య,ఎస్.రామచంద్రన్ లింగం, లక్ష్మీనారాయణ, శంకర్, శివాజీ ,సిద్ధమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం





**అస్వస్థతకు గురైన కే.జి.బీ.వి విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు.**

**పెద్దపల్లి,అక్టోబర్28(సూర్యరేఖ)** కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు,పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరామర్శించారు. ఈ సంధర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు,20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు.బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్ల్యూడ్స్,స్టేరాయిడైస్ మొదలగు చికిత్సను అందించా మని అన్నారు.కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని,వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని,బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు.బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని,అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు,కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు.కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని,



భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ సివిల్ సర్వీస్ అధికారులను ఘనంగా సన్మానించిన

**యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి**



**రామయంపేట,అక్టోబర్28 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ఐదు రోజుల నుంచి పర్యటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు గ్రామంలో జరగుతున్న అభివృధి పైన ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. సోమవారం రోజురో తిరుగు ప్రయాణంలో గ్రామ యువకులు యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ మహేందర్,ఉస్తేపుమహేష్,దొమ్మట రవీందర్, సుధాకర్ రెడ్డి,వడ్ల రవీందర్ మాసాయిపేట మల్లేశం, డ్వాక్రా మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు..



**రామాయంపేట,అక్టోబర్28(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ...మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలను వెలిబుచ్చారని ఆమె తెలిపారు.ప్రజావాణిలో ప్రజలు భూ సమస్యలకు సంబంధించి డబుల్ బెడ్ రూమ్ సంబంధించి రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.ఈ సమస్యలను ఉన్నతాధికారులకు పంపి సమస్యలను త్వరలోనే పరిష్కారం చేసి ప్రజలకు న్యాయం చేస్తామని ఆమె వెల్లడించారు.ప్రజావాణిలో ప్రతి సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో దరఖాస్తు చేయవచ్చని ఆమె తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



**శివంపేట్,అక్టోబర్ 28 (సూర్యరేఖ)** శివంపేట మండలం గోమారం గ్రామంలో ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని రైతులకు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,తాజా మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్,మాజీ జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు చంద్ర గౌడ్,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమణగౌడ్ పాల్గొన్నారు

## బిక్నూర్ బంద్ ప్రశాంతం..




**కామారెడ్డి,అక్టోబర్ 28( సూర్యరేఖ)** హిందూ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బజరంగ్ పిలుపు మేరకు సోమవారం కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు పట్టణం పార్టీలకతీతంగా సంపూర్ణంగా బంధు చేశారు.బంద్ సందర్భంగా పట్టణంలోని వాణిజ్య వ్యాపార సంస్థలతో పాటు టిఫిన్ సెంటర్లు స్వచ్ఛందంగా మూసివేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బలగాలను ప్రధాన ప్రాంతాల్లో మోహరించారు. బజరంగ్ సభ్యులు పట్టణంలో వాహనాలపై తిరుగుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను మూసివేయించారు.ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను సైతం మూసి వేయించారు.స్థానిక సినిమా టాకీస్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. రోడ్ల ఇరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సికింద్రాబాదులోని ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడిని ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ బంధు కార్యక్రమంలో బజరంగ్ నాయకులు అవధూత నవీన్,భరత్, సందీప్,అరుణ్,నితిన్,అనిల్ రెడ్డి,రవి,రాకేష్, తోపాటు అన్ని కుల సంఘాల నాయకులు,అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చొరవ

**రంగారెడ్డి జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమోహన్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 28 (సూర్యరేఖ)** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ వెల్ఫేర్ బోర్డు కార్మికుల సంక్షేమానికి క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు.ఆన్ లైన్ సేవలు కార్మికులకు అందుబాటులోకి తెవాలన్నారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ కేసుల డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆన్ లైన్ సేవలు గత నాలుగు నెలలుగా రావటం లేదని బేనిపిషర్స్ అంతరాయాన్ని తొలగించాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వం ఇస్తానన్న మోటార్ సైకిళ్ళు ఈ ప్రభుత్వం ఇవ్వాలని,కార్మిక శాఖ మంత్రిని నియమించాలని అన్నారు. వలస కార్మికుల చట్టం అమలుచేయాలని, కార్మికశాఖ అధికారులు,కార్మికుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు ఎల్ఐసి కంపెనీలకు ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని,కార్మికులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పెండింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నిత్యావసర సరుకుల అధిక ధరలు తగ్గించాలని,పెట్రోలు,డిజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రజా కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జిఎం.కురమయ్య, ఎస్.రాంమోహన్, చైతన్య, పార్వతి, ముస్తాఫా, సంతోష్ కూమార్, శంకర్, చంద్రయ్య, నవీన్, సైదులు, లక్ష్మయ్య, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కనపడకుండా పోయిన ఒగ్గు విఠలయ్య మృతదేహంగా లభ్యం..

**పోస్టుమార్ట నిమిత్తం సంబంధిత వైద్యులను ఘటనా స్థలానికి పంపించిన**
**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**శంకర్ పల్లి,అక్టోబర్ 28 (సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి కొండకల్ గ్రామంలో గత వారం రోజులుగా కనపడకుండా పోయిన ఒగ్గు విఠలయ్య (70) సోమవారం ఉదయం మృతదేహం లభించింది. గ్రామంలోని రైతులు తమ పొలాల్లో పనులు చేస్తున్నప్పుడు విఠలయ్య మృతదేహాన్ని చూసి షాక్‌కు గురయ్యారు.వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు.గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొంది, విఠలయ్య జీవితం ఎలా ముగిసిందనే ప్రశ్నలు చుట్టూ తిరుగుతున్నాయి.ఈ ఘటనపై స్పందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మృతదేహాన్ని పరిశీలిం చేందుకు సంబంధిత వైద్యులను ఘటనా స్థలానికి పంపించారు. పోస్టుమార్టం నిర్వహించడం ద్వారా మృతుడి మృతి కారణాలను పరిశీలించాల్సి ఉంది. గ్రామంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.బాధిత కుటుంబానికి కాలే యాదయ్య సానుభూతి తెలిపారు.

## డీసీఎం వాహన బీభత్సం..

**ప్రమాదంలో దెబ్బతిన్న కారు బైక్ ఇద్దరికి తీవ్ర గాయాలు..**





**చేగుంట,అక్టోబర్28(సూర్యరేఖ)**అతివేగంగా నడుపుతూ రహదారిపై బీభత్సం సృష్టించిన సంఘటన చేగుంట మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నిజాంబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది.అదే వేగంతో రోడ్డుపై నిలబడి ఉన్న వ్యక్తులకు పైకి దూసుకెళ్లింది.దీంతో పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు.వేగాన్ని నియంత్రించనీ డీసీఎం డ్రైవర్ బైకును ఢీకొడుతూ పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టి ఆగిపోయింది. మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ రబ్బాని,హమాలి కార్మికుడు గణేష్ కు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్రంగా గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రి తరలించారు.తీవ్రంగా గాయపడ్డ రబ్బాని పరిస్థితి విషమంగా ఉంది. చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న అన్ని ఆసుపత్రులను సీజ్ చేయాలి

**కే చంద్రశేఖర్.**



**కామారెడ్డి,అక్టోబర్ 28( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెగ్యులర్ గా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నా యని సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ ఆరోపించారు వాటిపై అనేకసార్లు ఆసుపత్రుల మీద చర్యలు తీసుకుంటామని చెప్తూనే మళ్లీ ఆసుపత్రులు రీఓపెన్ కావడం అయిందని ప్రశ్నించారు.జిల్లాలో ఆసుపత్రులకు అండగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే నా దగ్గరకు రావద్దు దూరం ఉండి మాట్లాడండి అని మాపై వివక్ష చూపించారని కే.చంద్ర శేఖర్ ఆరోపించారు.కలెక్టర్ ఈ విధంగా ప్రవర్తించడం ప్రజావాణికి వచ్చే ప్రజల పట్ల ఆయన ప్రవర్తన సరిగా లేదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కలెక్టర్ మీద విచారణకు ఆదేశించాలని చంద్రశేఖర్ కోరారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహిస్తూ పరీక్షలు చేస్తున్న అన్ని ఆసుపత్రులపై విచారణ జరిపి వెంటనే కఠిన చర్యలు తీసుకొని,ఆస్పత్రి లైసెన్సును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి





**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

**పెద్దపల్లి,అక్టోబర్28(సూర్యరేఖ)** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.రెవెన్యూ 8, ఇతర సమస్యలపై 8 మొత్తం 16 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**అమరుల త్యాగాలు మరువలేనివి..**
**సైకిల్ ర్యాలీలో డివిజన్ ఏసీపి కాశిరెడ్డి..**



**వనస్థలిపురం,సెప్టెంబర్28(సూర్యరేఖ)** పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం విది నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివని వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఇవే మా ఘన నివాళులు. సోమవారం ఏసీపీ కాశిరెడ్డి ఆద్వర్యంలో సైకిల్ ర్యాలీని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నుండి పనామా సుష్మా జంక్షన్ రైతు బజార్,గణేష్ టెంపుల్ వరకు నిర్వహించినారు.ఈ ర్యాలీలో వనస్థలిపురం డివిజన్ ఏసీపీ కాశిరెడ్డి, అబుల్లాపూర్ మేట్,మీర్ పేట్,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అంజిరెడ్డి,కె.నాగరాజు,పి.నాగరాజు గౌడ్, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఏసీపీ వనస్థలిపురం పి.కాశీ రెడ్డి మాట్లాడతూ...శాంతి భద్రతల పరిరక్షణ విషయములో పోలీసులు ప్రజల కోసం రాత్రి పగలు అని తేడా లేకుండా కపాలా కాస్తూ వారి ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి విధులు నిర్వర్తించడంలో పోలీసులు వెనుకడబోరు అని తెలియజేశారు. పోలీసులు చేసిన త్యాగాలకు సానుబూతి గౌరవం చూపించడము మనందరి బాద్యత అని పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో..

**టెస్కాబ్ వైస్ చేర్మెన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య**



**తుర్కయంజాల్,అక్టోబర్28(సూర్యరేఖ)** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోని పొంగిలేంటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో టేస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కూర్మ సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువ కప్పి బుక్కే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి..

**చేగుంట,అక్టోబర్28(సూర్యరేఖ)**



మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న గణేష్ హాస్పిటల్ (డాక్టర్ జ్ఞానేశ్వర్) చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చందా యాదగిరి(55) తనకు మూత్రం సరిగ్గా రావడంలేదని సోమవారం ఆస్పత్రిలో చేరారు.డాక్టర్ అతనికి ఆపరేషన్ చేయాలని సూచించడంతో అతని కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం జరిగింది.అతనికి ఆపరేషన్ నిమిత్తం మత్తు మందు ఇచ్చి ఆపరేషన్ కు తీసుకువెళ్ళగా అతనికి బీపీ షుగర్ పెరగడంతో, చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చేగుంట పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు.చివరికి నాలుగు లక్షల 50 వేల రూపాయలకు కేసు కాకుండా కాంప్రమైజ్ ఒప్పుతున్నారని తెలిసినది.పోలీసులను వివరణ అడుగగా కుటుంబ సభ్యులు ఎవరు ఫిర్యాదు చేయలేదని,పూర్తి వివరాలు తెలియజేస్తామని చెప్పారు.

## లంచం ఇవ్వొద్దు..తీసుకోవద్ద



**బెల్లంపల్లి,అక్టోబర్ 28 (సూర్యరేఖ)**అవినీతి ఏ రంగంలో అయినా అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందని ఫలితం దేశ పురోభివృద్ధిపై ప్రభావం చూపుతుందని బెల్లంపల్లి ఏరియా ఇంచార్జి జిఎం. మచ్చగిరి నరేందర్ అన్నారు.సోమవారం జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉద్యోగులతో కలిసి అవినీతికి వ్యతిరేకంగా సమగ్రత ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అవినీతి సమాజ పురోగతిని అడ్డుకుంటుందన్నారు.అవినీతి లేకుంటే అన్ని రంగాలు,సమాజం అభివృద్ధి చెందుతాయన్నారు. లంచం తీసుకోవడమే కాదు ఇవ్వడం కూడా నేరం అని పేర్కొన్నారు. ప్రతిజ్ఞతలో సరిపెట్టకుండా ఆచరణలో అవినీతి అదుపునకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీసియు.నాయకుడు జూపాక రాజేష్,ఎస్ ఓ. అండ్ జిఎం కె.రాజమల్లు,ఏరియా ఇంజినీర్ భీంరావ్ జాడే,డీజీఎం( ఐఈడి)ఉజ్వల్ కుమార్ బెహరా, అన్ని విభాగాల అధిపతులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం అవార్డు..



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 28 (సూర్యరేఖ)**సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం అవార్డు యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర అంబేద్కర్ కు అందుకున్నారు.హైదరాబాదు త్యాగరాయగాన సభ కళావేదిక యందు హెూప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు దైద అనిత వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు డాక్టర్ శాంతాబాయి, తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం శంకర్ అమృతపురి రేవతి,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డప్పు దరువు కళావేదిక ఫౌండర్ తాండ్ర అంబేద్కర్ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాలోని ప్రతిభను గుర్తించి అవార్డు అందించడానికి సహకరించిన పెద్దలకు,నాకు అన్నివేళల సహకరిస్తున్న నాతోటి డప్పు కళాబృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,